క్లుప్తంగా

గాజువాక వైఎస్సార్‌సీపీ అదనపు పరిశీలకురాలిగా పిన్నింటి

విశాఖ సిటీ: గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అదనపు పరిశీలకురాలుగా పిన్నింటి వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని చేపట్టినట్లు పేర్కొంది.

వలంటీర్ల రాజీనామా



మంత్రి అమర్‌నాథ్‌ను కలిసిన రాజీనామా చేసిన వలంటీర్లు

అక్కిరెడ్డిపాలెం: వలంటీర్ల రాజీనామాల పర్వం కొనసాగుతూనే ఉంది. చంద్రబాబు వలంటీర్లను ప్రజాసేవకు దూరం చేయడంతో వారు రాజీనామాలు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం 68వ వార్డు చినఅక్కిరెడ్డిపాలెంలోని హరిజన జగ్గయ్యపాలెం సచివాలయానికి చెందిన ఆరుగురు వలంటీర్లు తమ రాజీనామాలను సచివాలయ అడ్మిన్ సెక్రటరీలకు సమర్పించారు. అనంతరం వీరు రాష్ట్ర మంత్రి, గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ రాజీనామాలు చేసిన వలంటీర్లకు జగన్‌మోహన్ రెడ్డి తప్పకుండా న్యాయం చేస్తారన్నారు. తామంతా జగన్‌మోహన్ రెడ్డితోనే నడుస్తామని వలంటీర్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్, నగర ప్రధాన కార్యదర్శి సంగ్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి కుంచమాంబ పండగ మహోత్సవాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గ్రామ పెద్దలు

అక్కిరెడ్డిపాలెం: తుంగ్లాం గ్రామ దేవత కుంచమాంబ అమ్మవారి పండగ మహోత్సవాలు ఈ నెల 20 తేదీ నుంచి ప్రారంభమవుతాయని గ్రామ అభివృద్ధి యువజన సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాల కరపత్రాన్ని విజయరాఘవస్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్లో సోమవారం గ్రామపెద్దలతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి మే 1వ తేదీ వరకు 13 రోజుల పాటు పండగను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి, ప్రతినిధులు కొల్లి అప్పలరెడ్డి, వాకాడ రామిరెడ్డి, నావాన సింహాచలం, పెట్ల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ఉక్కు' రిలే దీక్షలు



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1159వ రోజుకు చేరుకున్నాయి. శిబిరంలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు కూర్చుని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితులు చేసిన ప్రాణత్యాగాలను మోదీ ప్రభుత్వం గుర్తు చేసుకోవాలన్నారు. స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే ఉత్పత్తిలో పరుగులు పెడుతూ దేశంలో నెంబర్ వన్ పరిశ్రమగా ఎదుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని, ఇప్పటికైనా పరిశ్రమను ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామనే ప్రకటన చేయాలని కోరారు.

కూటమికి ఓటేస్తే ప్లాంట్‌ను కోల్పోయినట్లే..

- 55 ప్రభుత్వ పరిశ్రమలను అమ్మేసిన ఘనత చంద్రబాబుది
- ఎన్డీఏలో ఉంటూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మద్దతు
- స్టీల్‌ప్లాంట్ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్
- 66, 71 వార్డుల్లో ముమ్మర ప్రచారం



66వ వార్డులో మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్‌కు మద్దతు తెలుపుతున్న ఆటోడ్రైవర్లు



71వ వార్డులో వృద్ధురాలిని ఆత్మీయంగా పలకరిస్తున్న అమర్‌నాథ్



కిరాణాషాపులో వ్యాపారస్తురాలికి కరపత్రం అందజేస్తున్న అమర్‌నాథ్



71వ వార్డులో మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



66వ వార్డు ప్రచారంలో భారీగా పాల్గొన్న మహిళలు

గాజువాక : చంద్రబాబు ఎన్డీఏ కన్వీనర్‌గా ఉన్నప్పుడు దేశంలో 55 ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటుపరం చేశారని వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. విశాఖలోని హిందూస్తాన్ జింక్ కర్మాగారాన్ని కూడా అమ్మేశారన్నారు. ప్రభుత్వ పరిశ్రమలను అమ్మేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్న బీజేపీతో చేతులు కలిపిన చంద్రబాబు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కూడా ప్రైవేటుపరం చేయడానికి ఏమాత్రం వెనుకాడరన్నారు. 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బీసీ రోడ్‌లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. పెత్తందార్లకు కొమ్ము కాసే చంద్రబాబు రాష్ట్రంలోని ప్రభుత్వ పరిశ్రమలను సజావుగా నడవనీయరన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమన్న విషయాన్ని ఆదివారం గాజువాకలో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు కూడా స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం కానివ్వబోమని ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. వీరిద్దరూ ప్లాంట్ ప్రైవేటీకరణకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్టే కదా అని పేర్కొన్నారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తానని చంద్రబాబు చెబుతున్న మాటలను ప్లాంట్ కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోను నమ్మొద్దని కోరారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

అమర్‌కు ఆటో డ్రైవర్ల మద్దతు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమర్‌నాథ్‌ను ఆటో డ్రైవర్లు సన్మానించి పార్టీకి మద్దతు తెలిపారు. అమర్‌నాథ్ విజయానికి సహకరిస్తామని పేర్కొన్నారు. వార్డులో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అమర్‌నాథ్ ఓటర్లకు అభివాదం చేస్తూ కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి జగన్నాథం, పెదిరెడ్ల ఈశ్వరరావు, షౌకత్ అలీ, ఉరుకూటి అప్పారావు, ధనాల ఉమ, స్వాతి రెడ్డి, సంతోషి, విమలా థామస్, ఖాజీ అలిజన్ హజరత్, సర్కార్, ఖలీల్, రెహ్మాన్ బాషా, షఫీ, రబ్బాని, రఫీ, మొల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా ప్రజాదరణ

అక్కిరెడ్డిపాలెం: అడుగడుగునా ప్రజాదరణ.. స్వాగతాలు పలుకుతూ మహిళల నీరాజనాలు.. వృద్ధుల ఆత్మీయ పలకరింపులతో రాష్ట్ర మంత్రి, గాజువాక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ పర్యటన సాగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 71వ వార్డులో సోమవారం ఆయన పర్యటించారు. వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు)తో కలిసి ఆటోనగర్ కాలనీల్లో, తోకాడలో ప్రచారం నిర్వహించారు. ముందుగా తోకాడలోని వినాయకుడి ఆలయంలో స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. అనంతరం కాలనీల్లో వందలాది మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా అమర్‌కు ప్రజలు నీరాజనాలు పలికారు. పలు చోట్ల మహిళలు హారతులు పట్టారు. వృద్ధులు ఆత్మీయంగా పలకరించారు. గాజువాక, తోకాడ, ఆటోనగర్ ప్రాంతాలకు గుడివాడ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని పలువురు అమర్‌నాథ్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగింపునకు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బొత్స ఝాన్సీకి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సిరసపల్లి శ్రీనివాస్, కంటిమహంతి గోవిందరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, అప్పలాచారి, గోవిందు, ప్రసాదరావు, బాలాజీ, కిషోర్, నానాజీ, సుబ్రమణ్యం, ప్రసాదరాజు, సాయిబాబు, వీరబాబు, రామకృష్ణంరాజు, మానిటరింగ్ కమిటీ మెంబర్ కటికల కల్పన, వెంకటలక్ష్మి, సంతోషి, విమలాథామస్, రమేష్‌కుమార్, మురళీధర్, నగేష్, బ్యాంక్ ప్రసాద్, లావణ్య పాల్గొన్నారు.

సీఎం జగన్ క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు



మిందీ ఉమారామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న గుడివాడ లతీష్

అక్కిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి క్షేమంగా ఉండాలని కోరుతూ 68వ వార్డు నాయకులు మిందిలోని ఉమా రామలింగేశ్వరాలయంలో సోమవారం పూజలు చేశారు. విజయవాడలో ఎన్నికల ప్రచార సమయంలో దుండగుడి దాడిలో ముఖ్యమంత్రి జగన్ గాయపడిన నేపథ్యంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో వారు ప్రత్యేక పూజలు జరిపించారు. కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ దుష్టశక్తుల నుంచి జగన్‌మోహన్ రెడ్డిని కాపాడాలని, ఎన్నికల ప్రచారయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్షగా జగన్‌మోహన్ రెడ్డిని కాపాడుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వరదాడ వెంకటరమణ, సంగ్రాన నూకరాజు, ఒ.వెంకటరావు, గోలి కృష్ణారావు, గుర్రం త్రినాథ్, నేలపాటి శ్యామ్‌బాబు, గొంతిన శ్రీనివాసరావు, ఈటి రామారావు, ఈటి వెంకట్రావు, గుడివాడ అప్పన్న, అట్టా బ్రహ్మానందరావు, ఈటి సురేష్, శాంతి కుమారి, తిరుపతి ప్రసాద్, శ్రీనివాస రెడ్డి, కోటి, ఆర్.నారాయణరావు, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బదిలీ జీవో సవరించాలని వినతి



మంత్రి బొత్స సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న అప్సా నాయకులు

గాజువాక : విద్యార్థులు బదిలీ ధ్రువపత్రం, స్టడీ సర్టిఫికెట్ లేకుండా, ఎవరు ఏ స్కూల్లో అయినా అడ్మిషన్ పొందవచ్చని ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోను సవరించాలని రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ఫైనాన్షియల్ సెక్రటరీ పాలవలస భాస్కరరావు ఆధ్వర్యంలో అప్సా ప్రతినిధులు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణను సోమవారం కలిసి, వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఇదే అంశంపై రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌ను కూడా కలిసి నివేదిస్తామని, ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, రామకృష్ణ, రమేష్ నాయుడు తదితరులున్నారు.

పండగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక



మాట్లాడుతున్న మలయాళీ రచయిత్రి నందినీ మీనన్



వేడుకలలో పాల్గొన్న మలయాళీలు

గాజువాక : పండగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని కేరళకు చెందిన ప్రముఖ రచయిత్రి నందినీ మీనన్ అన్నారు. సమైక్యతను చాటడంలో మలయాళీలు ముందుంటారని కొనియాడారు. గాజువాక కైరళి ఆర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర నూతన సంవత్సర (విషు) వేడుకలను గాజువాక క్లబ్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందినీ మీనన్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడినా, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోకుండా ఏటా విషు వేడుకలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. కైరళి క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పి.ఎస్.బిజూ, ప్రతినిధులు మోహన్ కుమార్, ఎస్ఎం శ్యాంజిత్, ఎస్.శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా రంగంలో ఉద్యోగాలకు అనేక అవకాశాలు



అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శాతకర్ణి

గాజువాక : కెమిస్ట్రీ, మైక్రో బయాలజీతో పాటు పరిశోధనలో అనుభవం ఉన్న విద్యార్థులకు ఫార్మా రంగంలో అనేక ఉద్యోగాకాశాలు ఉన్నాయని అరబిందో ఫార్మా సీఈవో డాక్టర్ ఎం.శాతకర్ణి అన్నారు. ఫార్మా రంగంలో ఉద్యోగావకాశాలపై స్థానిక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ పెరుగుతుందని, దీనివల్ల వారు పరిశ్రమలకు అనుసంధానమవుతారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, వివిధ విభాగాధిపతులు వై.ఈశ్వరరాజు, ఎస్.వి.కృష్ణ, వి.తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



స్టీల్‌ప్లాంట్ సీజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని స్టీల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నాయకులు, కార్యకర్తలు సోమవారం ఈడీ (వర్క్స్) బిల్డింగ్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. యాజమాన్యం, గుర్తింపు సంఘాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులకు వేతన సవరణ అమలు చేయాలని, ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడపాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీజీఎం (వర్క్స్) ఇన్‌చార్జి యు. శ్రీధర్‌ను కలిసి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో జీఎం కె.సంజీవరావు, కారు రమణ, సుబ్బయ్య, ప్రభాకరరెడ్డి, కొమ్ము ప్రసాద్, ఎస్.ఎ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- 74, 69, 72 వార్డుల్లో అమర్‌నాథ్ కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం



74వ వార్డులో సమావేశంలో ప్రసంగిస్తున్న అమర్‌నాథ్ మాతృమూర్తి గుడివాడ నాగమణి



72వ వార్డులో సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్ సోదరి సురేఖ



69వ వార్డు వెంకటేశ్వర కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్ భార్య హిమగౌరి



69వ వార్డులో సమావేశానికి హాజరైన మహిళలు

పెదగంట్యాడ: వైఎస్సార్‌సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత ప్రగతిపథంలో నడిపిస్తారని అమర్ మాతృమూర్తి గుడివాడ నాగమణి, ఆయన భార్య హిమగౌరి, సోదరి సురేఖ అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం వారు సమావేశాలు నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

74వ వార్డులో..

అమర్‌ను గెలిపించి గాజువాక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అమర్‌నాథ్ తల్లి గుడివాడ నాగమణి కోరారు. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం పాటు పడుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మికి ఓటు వేయాలన్నారు. సమావేశంలో ఎన్వై నాయుడు, గొందేశి సత్తిరెడ్డి, శీకు రమణ, గొరుసు రామలక్ష్మి, ఒమ్మి ఈశ్వరి, వరలక్ష్మి, ఆర్టీసీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

69వ వార్డులో మహిళలతో హిమగౌరి సమావేశం

అక్కిరెడ్డిపాలెం: 'గుడివాడ' కుటుంబం అంటే సేవాగుణం గల కుటుంబమని మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ భార్య హిమగౌరి అన్నారు. అటువంటి కుటుంబంలోని అమర్‌నాథ్‌ను ఆదరించి, ఆశీర్వదిస్తే నియోజకవర్గ వాసులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. 69వ వార్డు వెంకటేశ్వర కాలనీలోని శ్రీ లలితా శాంతి దేవి ఆలయంలో కాలనీ డ్వాక్రా సంఘాల మహిళలు, స్థానిక మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ రోజు డ్వాక్రామహిళలు ఆనందంగా ఉన్నారంటే కారణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలు మాఫీ చేశారన్నారు. మహిళల పేరు మీద ఇళ్లు ఇవ్వడంతో పాటు వారి పేరు మీద ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే మరింత మెరుగైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారన్నారు. విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని, గాజువాక ఎమ్మెల్యేగా అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరారు. వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాజువాక మహిళా అధ్యక్షురాలు పల్లా చినతల్లి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, వార్డు మహిళా అధ్యక్షురాలు కమరున్నీసా బేగం, కాలనీ ప్రతినిధి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

72వ వార్డులో అమర్‌నాథ్ సోదరి సురేఖ..

గాజువాక నియోజకవర్గాన్ని తన సొంత కుటుంబంలా భావించే వ్యక్తి తన తమ్ముడు అమర్ అని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోదరి సురేఖ అన్నారు. 72వ వార్డులోని డ్వాక్రా సంఘాల సభ్యులు, స్థానిక మహిళలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అమర్‌నాథ్ చర్యలు తీసుకుంటారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సన్నిహితుడిగా అమర్‌నాథ్ గాజువాక అభివృద్ధికి మరింత కృషి చేస్తారన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల సంక్షేమానికి ఎన్నో సంస్కరణలు చేపట్టారని సురేఖ అన్నారు. ముఖ్యంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగడమే సీఎం లక్ష్యమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్ల భాషలో రాణించడం దీనికి ఉదాహరణ అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను 99 శాతం నెరవేర్చిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ (వాసు), పి.సత్యనారాయణ, సిరసపల్లి శ్రీనివాస్, హేమలత, పార్టీ వార్డు పరిశీలకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయం (కేవీ)లో ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తెలిపారు. ఒకటో తరగతిలో 32 సీట్లకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. విద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 18 నుంచి దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 27 మధ్యాహ్నంలోగా విద్యాలయంలోనే సమర్పించాలని చెప్పారు. మే 1వ తేదీన విద్యాలయంలో లాటరీ నిర్వహించి, అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు. పూర్తి వివరాలకు కేవీ అడ్మిషన్ గైడ్‌లైన్స్ లేదా విద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన తెలియజేశారు.

పాఠశాలల్లో మోగిన 'వాటర్ బెల్'



వాటర్ బెల్‌లో నీళ్లు తాగుతున్న విద్యార్థులు

పెదగంట్యాడః ప్రభుత్వ పాఠశాలల్లో 'వాటర్ బెల్' మోగింది. అధిక ఎండ, వడదెబ్బ, డీహైడ్రేషన్ నుంచి విద్యార్థులను రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రంగా ఉండడంతో ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. విద్యా శాఖ ఉత్తర్వులు మేరకు ప్రతి రోజూ పాఠశాలల్లో మూడు సార్లు శుద్ధమైన వాటర్‌ను అందించేందుకు చర్యలు చేపట్టారు. ఉదయం 8.45 గంటలకు మొదటి బెల్, ఉదయం 10.05 గంటలకు రెండో బెల్, ఉదయం 11.50 గంటలకు మూడో బెల్ మోగించనున్నారు. ప్రతి రోజూ విధిగా వాటర్ బెల్ మోగించి విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామని 77వ వార్డు ఎండీ సాహెబ్‌పేట మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సుబ్బలక్ష్మి తెలిపారు.

ఆరో రోజుకు గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన



పోర్టు వంతెన వద్ద ఆందోళన చేస్తున్న కార్మికుల కుటుంబ సభ్యులు

కుటుంబసభ్యులతో కలసి నిరసన

పెదగంట్యాడ: యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ అదానీ గంగవరం పోర్టు కార్మికులు చేపట్టిన ఆందోళనలు సోమవారానికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా కార్మికులు తమ కుటుంబాలతో కలసి పోర్టు వద్దకు చేరుకుని నినాదాలతో హోరెత్తించారు. గంగవరం పోర్టు నిర్వాసితుల కమిటీ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆరు రోజులుగా ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పోర్టు కార్మికులకు తాగునీటిని ఇవ్వకుండా ఆపేశారని, దీంతో పోర్టులోకి అధికారులు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దిగి రాకపోతే, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



'ఉక్కు' జనరల్ ఆస్పత్రి బస్టాప్ వద్ద మహిళలకు మజ్జిగ అందిస్తున్న వీఎంఎస్ అధ్యక్షురాలు నుపుర్ భట్



పెదగంట్యాడ బస్టాప్ వద్ద పాదచారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ఉక్కునగరం: స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉక్కు జనరల్ ఆస్పత్రి బస్టాప్ వద్ద సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని విస్టీల్ మహిళా సమితి (వీఎంఎస్) అధ్యక్షురాలు నుపుర్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత 31 ఏళ్లుగా వేసవిలో మజ్జిగ, మంచి నీరుతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ చలివేంద్రం ఈ ఏడాది జూన్ 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.ఎన్.నాయుడు, సమితి కన్వీనర్ జి.రామకృష్ణ, కె.వి.ఎస్.జోగారావు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ బస్టాప్ వద్ద..

పెదగంట్యాడ: నడుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్ 1998–99 టెన్త్ క్లాస్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ బస్‌స్టాప్ వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అండిబోయిన అప్పలరాజు, కిలాని రవి, పిల్లా ఈశ్వరరావు, నమ్మి అప్పలనాయుడు, వాసు ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.